# బద్వేలు లో భూ సమస్యల పరిష్కార వేదిక

ఒక నెల ఒక నియోజకవర్గం నాలుగు సందర్శనలు కార్యక్రమం

ప్రజల నుండి వినతులు స్వీకరించిన జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్







**బద్వేల్,జూన్05.అక్షర టైమ్స్:-** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువగా పరిపాలనను అందించాలనే లక్ష్యంతో చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక -- ఒక నియోజకవర్గం, ఒక నెల, నాలుగు పర్యటనలు కార్యక్రమం తొలిసారిగా శుక్రవారం బద్వేల్ నియోజకవర్గంలో నిర్వహించబడింది. కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ ఆధ్వర్యంలో బద్వేల్ పట్టణంలోని శ్రీ రాఘవేంద్ర గ్రాండ్ నందు నిర్వహించారు .ప్రజల నుంచి విశేష స్పందన లభించగా, మొత్తం 226 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రాలను కలెక్టర్ కు, సంబంధిత శాఖల అధికారులకు సమర్పించారు. అందిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దేశిత గడువులో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం బద్వేల్ డివిజన్ ఆర్డీవో ఏ. చంద్రమోహన్ అధ్యక్షతన విజయవంతంగా నిర్వహించబడింది. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నిధి మీనా ,బద్వేల్ డివిజన్ ఆర్డీవో ఏ. చంద్రమోహన్ , డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి , వివిధ శాఖల జిల్లా స్థాయి, డివిజనల్ స్థాయి మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.బద్వేలు లో భూ సమస్యల పరిష్కార వేదిక

www.akshratimes.com



తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం

కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా

## వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలి

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ఎస్సై తిరుపాల్ నాయక్



**వేంపల్లె,జూన్05.అక్షర టైమ్స్:-** వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ఎస్సై తిరుపాల్ నాయక్ సూచించారు. శుక్రవారం స్థానిక పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలిలో పోలీసు సిబ్బందితో కలిసి ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిన వారికి జరిమానాలు విధించారు. అనంతరం ఎస్సై తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, మైనర్లకు వాహనాలు అప్పగించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. అలాగే సెల్‌ఫోన్ ఉపయోగిస్తూ వాహనాలు నడపడం ప్రమాదాలకు దారితీస్తుందని తెలిపారు. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రాణాలను రక్షించుకోవచ్చని ఎస్సై పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది సాయిబాబా, శివశంకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దారు కార్తీక్ ను సన్మానించిన టీడీపీ మండల అధ్యక్షుడు,టిడిపి మండల నాయకులు



**బ్రహ్మంగారిమఠం,జూన్05.అక్షర టైమ్స్:-** బ్రహ్మంగారిమఠం మండల తహసిల్దారుగా ఉద్యోగ పదోన్నతి పొందిన కార్తీక్ ను శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించిన మండల తెదేపా అధ్యక్షుడు చెన్నుపల్లె సుబ్బారెడ్డి. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సాంబశివారెడ్డి,నాయకులు పూజా శివ యాదవ్,సుధాకర్,గంగరాజు, ంవ ు ణా ెం డ్డి , జ య ు న్న , సూర్యనారాయణ,మస్తాన్ తదితరులు ఉన్నారు. అలాగే మండల రెవెన్యూ సిబ్బంది కూడా తాసిల్దార్ కార్తీక్ కు సాలువ పూలమాలవేసి ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిటి సాంబశివారెడ్డి,సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్,సోమిరెడ్డిపల్లె పంచాయతీ విఆర్ఓ సుధాకర్,తదితర వీఆర్వోలు,సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి

టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బీటెక్ రవి



**వేంపల్లె,జూన్05.అక్షర టైమ్స్:-** ప్రజా సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బీటెక్ రవి అన్నారు. శుక్రవారం పులివెందుల టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేంపల్లె మండల టీడీపీ కన్వీనర్ రామమునిరెడ్డి, బీటెక్ రవిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఓటరు జాబితా ధృవీకరణకు సంబంధించి ఆయా ప్రాంతాల్లోని ప్రతి బూత్‌కు ప్రభుత్వం వీఆర్వోలను కేటాయించిందని బీటెక్ రవి తెలిపారు. బూత్ ఏజెంట్లు సంబంధిత వీఆర్వోలతో సమన్వయం చేసుకుంటూ ఓటరు జాబితా పరిశీలన కార్యక్రమంలో చురుకుగా పాల్గొనాలని ఆయన సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని బీటెక్ రవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్రుడు, టౌన్ క్లస్టర్ ఇన్‌చార్జి షేక్ మహమ్మద్, దక్కా రమేష్ తదితరులు పాల్గొన్నారు.ల

## బి మఠం తహశీల్దారుగా పూర్తిస్థాయి బాధ్యతలు చేపట్టిన కార్తీక్

ఘనంగా సన్మానించిన టిడిపి నాయకులు



**బ్రహ్మంగారిమఠం, జూన్05. అక్షర టైమ్స్:-** బ్రహ్మంగారిమఠం మండలానికి నూతన తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన కార్తీక్ ను మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముడమాల పోలిరెడ్డి ,ఎస్ ఆర్ శ్రీనివాసులు రెడ్డి దుశ్శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించారు. ప్రస్తుత తహసిల్దార్ కార్తీక్ గతంలో బ్రహ్మంగారిమఠం తాసిల్దార్ కార్యాలయంలోనే ఇన్చార్జి తహసీల్దారుగా పనిచేస్తుండగానే ప్రభుత్వం ఇదే కార్యాలయం నందు పర్మినెంట్ తాసిల్దారుగా బాధ్యతలు ఇచ్చిన సందర్భంగా నాయకులు ఆయన కలిసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలొ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం







విత్తన గోళాల కార్యక్రమం వీక్షణ..


వృక్షారోపణ నిర్వహణ

**వేంపల్లె,జూన్05.అక్షర టైమ్స్:-** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇడుపులపాయ నెమళ్ల పెంపక కేంద్రంలో శుక్రవారం ప్రత్యేక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుంటూరులో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొన్న విత్తన గోళాల (సీడ్ బాల్స్) తయారీ కార్యక్రమాన్ని వేంపల్లి అటవీ రేంజ్ సిబ్బంది ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. రాష్ట్రంలో హరితావరణాన్ని విస్తరించే లక్ష్యంతో అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రస్తుత వర్షాకాలంలో 2.5 కోట్ల విత్తన గోళాలను తయారు చేసి వెదజల్లే కార్యక్రమం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. జిల్లా అటవీ అధికారి వినీత్ కుమార్, ఐఎఫ్ఎస్ ఆదేశాల మేరకు వేంపల్లి రేంజ్‌కు నిర్దేశించిన 1.5 లక్షల విత్తన గోళాల తయారీ లక్ష్య సాధనకు రేంజ్ సిబ్బంది కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికే సుమారు 20 వేల విత్తన గోళాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. అనంతరం నిర్వహించిన వృక్షారోపణ కార్యక్రమంలో అటవీ రేంజ్ అధికారి పి. బాలసుబ్రహ్మణ్యం, ఆర్కే వ్యాలీ పోలీస్ స్టేషన్ ఎస్సై శ్రీప్రియ, అసిస్టెంట్ డైరెక్టర్ డా. రవీంద్రనాథ్ రెడ్డి, వెటర్నరీ వైద్యుడు డా. సాదిక్ బాషా పాల్గొన్నారు. విత్తన గోళాల తయారీలో రేంజ్ సిబ్బంది చేస్తున్న కృషిని అతిథులు అభినందించారు. రాష్ట్రంలో హరితావరణాన్ని 50 శాతానికి పెంచే లక్ష్య సాధనకు తమ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారి పి.వి. సుబ్బయ్య, అటవీ సిబ్బంది, ప్రొటెక్షన్ వాచర్లు, వీఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నా

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపు

టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి



**వేంపల్లె,జూన్05.అక్షర టైమ్స్:-** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రకృతిని కాపాడుకుంటే అది మనల్ని కాపాడుతుందని టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో చెట్లను విచక్షణారహితంగా నరికివేయడం, ప్లాస్టిక్ వినియోగం పెరగడం, కాలుష్యం అధికమవడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. వాతావరణ మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, నీటి కొరత వంటి సమస్యలకు పర్యావరణ అసమతుల్యతే ప్రధాన కారణమని వివరించారు. చెట్ల పెంపకం, నీటి వనరుల సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని చెప్పారు. ప్రతి ఒక్కరూ పచ్చదనం పెంపొందించేందుకు ఒక మొక్క నాటి సంరక్షించాలని సింగారెడ్డి జయరామి రెడ్డి పిలుపునిచ్చారు.

## సంక్షేమం సుపరిపాలన దిశగా రెండేళ్లు పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వం

సంక్షేమ పథకాల అమలుతో పాటు రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యం

జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్



**వేంపల్లె,జూన్05.అక్షర టైమ్స్:-**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంక్షేమం--సుపరిపాలన దిశగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల గురించి పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్ వివరించారు. తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేస్తుండగా, అన్నదాత సుఖీభవ పథకం కింద రైతు కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వ పీఎం-కిసాన్ సాయంతో కలిపి సంవత్సరానికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు వికలాంగులకు కూడా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. వృద్ధాప్య పెన్షన్‌ను రూ.4 వేలకు, వికలాంగుల పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచినట్లు తెలిపారు. దీపం పథకం ద్వారా ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నారని, పేదలు, కూలీల కోసం అన్నా క్యాంటీన్లను పునఃప్రారంభించి రూ.5కే నాణ్యమైన భోజనం అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడంతో పాటు పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని దాసరి రవిశంకర్ తెలిపారు.

## పరిసరాల శుభ్రతతోనే దోమల నివారణ

తొట్టి గారి పల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్



**బద్వేల్,జూన్05.అక్షర టైమ్స్:-** పరిసరాలను శుభ్రంగా పెట్టుకుంటే, దోమలను నివారించవచ్చని తొట్టిగారి పల్లె వైద్యాధికారి రాజేష్ కుమార్ అన్నారు. బద్వేల్ మండలంలోని తిరువెంగళపురంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్య సిబ్బంది బ్యానర్ల చేత పట్టి, పలు వీధులలో ర్యాలీ నిర్వహించారు. దోమతెరలను వాడండి, ఆరోగ్యంగా ఉండండి, ప్రైవేట్ ఆస్పత్రులకు పోవద్దు, వేల రూపాయలు పోగొట్టుకోవద్దు, ప్రభుత్వ ఆసుపత్రులలో సంపూర్ణ ఆరోగ్యం పొందండి. అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాజేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రతిరోజు వైద్య సిబ్బంది లార్వా, ఫీవర్ పై ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు.సబ్ యూనిట్ అధికారి బ్రహ్మాజీ మాట్లాడుతూ, ప్రజల వద్దకే వైద్యం అందుతుందని, అవసరమైన చోట్ల మెడికల్ క్యాంపులను నిర్వహించడం జరుగుతుందన్నారు. రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఎండలను తప్పించి బయట పనులను చూసుకొని రావాలన్నారు. అన్ని ప్రాంతాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ వీరి జనార్దన్ రావు, సిహెచ్ఓ హర్షిత, ఏఎన్ఎంలు ఆశాలు ,ప్రజలు పాల్గొన్నారు.

## పీ.హెచ్.సి లను తనిఖీ చేసిన డి.ఎం.హెచ్.ఓ నాగరాజు



**బద్వేల్,జూన్ 05,అక్షర టైమ్స్:-** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని పట్టణ ఆరోగ్య కేంద్రం సురేంద్ర నగర్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రము తొట్టిగారిపల్లి పి.హెచ్.సి లను జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి నాగరాజు సందర్శించి ఆరోగ్య కేంద్రం లో జరుగు కార్యక్రమంలో అన్నీ కూడా పర్యవేక్షించడం అయినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అదేవిధంగా సిబ్బంది అందరు సమయపాలన పాటించి, ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్స్ నమోదు చేసి ప్రతి ఒక్కరికి ఐడి క్రియేట్ చేయాలన్నారు. 14 నుంచి 15 సంవత్సరాల బాలికలకు సర్వైకల్ క్యాన్సర్ నివారణకు వ్యాక్సిన్ చేయవలసినదిగా ఆదేశించారు.హాస్పిటల్ కి వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా ఉండాలని వారికి సరైన వైద్యం అందించాలాని మెడికల్ ఆఫీసర్స్ కు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మల్లేష్, ఆర్.వి.ఎస్ కే కోఆర్డినేటర్ డాక్టర్ అర్పి,ఎపిడమాలజిస్ట్ ఖాజా వైద్యులు శ్రీనివాసులు,శరత్చంద్ర,శశివర్ధన్ రెడ్డి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ వెంగయ్యలు పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుడు జేమ్స్ కుటుంబానికి ఆర్థిక సాయం

మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఆదేశాలతో అండగా నిలిచిన వైసీపి నేతలు

కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం: శిల్పా రవి రెడ్డి భరోసా









**నంద్యాల,జూన్05.అక్షర టైమ్స్:-** నంద్యాల పట్టణంలో వైసీపీ శ్రేణులు మానవత్వాన్ని చాటుకున్నాయి. గోపాల్ నగర్‌కు చెందిన వైసీపీ నాయకుడు జేమ్స్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న నంద్యాల మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఇటీవల జేమ్స్ నివాసానికి స్వయంగా వెళ్లారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, జేమ్స్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. “ఏదైనా సమస్య వస్తే అండగా నేనున్నాను, ఎలాంటి ఆందోళన చెందవద్దు” అంటూ కొండంత భరోసా ఇచ్చారు. అంతేకాకుండా, వెంటనే డాక్టర్ రాఘవేంద్ర రెడ్డితో ఫోన్ ద్వారా మాట్లాడి, జేమ్స్‌కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు.మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం... ఆయన ఆదేశాల మేరకు నేడు వైసీపీ నాయకులు, నంద్యాల నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు ప్రతాపరెడ్డి మరియు సాయిరాం రెడ్డి కలిసి జేమ్స్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.కష్టకాలంలో ఉన్న కార్యకర్తలను, నాయకులను గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటూ, నిరంతరం అండగా నిలుస్తున్న మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి కి, వార్డు ప్రజలు, స్థానిక వైసీపీ నాయకులు మరియు కార్యకర్తలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ఏ గ్రేడ్ మోడల్ లో పీఎండిఎస్ పంట కోత ప్రయోగం : ఎన్ఎఫ్ఏ. రామకృష్ణ





**బేతంచెర్ల,జూన్05.అక్షర టైమ్స్:-** డోన్ డివిజన్ బేతంచర్ల మండలం రంగాపురం క్లస్టర్ రంగాపురం గ్రామం లో ఎంటి రమాదేవి పొలంలో ఏ గ్రేడ్ మోడల్ ఏటీఎం మోడల్ ను జిల్లా నుండి ఎన్ ఎఫ్ ఏ రామకృష్ణ సందర్శించడం జరిగింది. పిఎండిఎస్ ప్లాట్లో 33 రోజుల పంట లో పంట కోత ప్రయోగం చేయడం జరిగింది. ఈ పంట కొత్త ప్రయోగంలో 5 ఐ 5 లో 57 కిలోలు వచ్చింది దానిని ఒక ఎకరానికి వేసుకుంటే 56 కేజీల 880 ఐ 162 = 9,215 కేజీలు వచ్చింది అంటే 9 టన్నుల 215 కేజీలు ఇందులో కేజీ 2 రూపాయల చొప్పున అమ్మిన కూడా రూ 18430ఆదాయం వస్తుంది. అని రైతులకు తెలియచేయడం జరిగింది.అంటే ప్రధాన పంట కంటే ముందు రైతులు అదనపు ఆదాయం పొందవచ్చును అని కూడా వివరించడం జరిగింది.ప్రధాన పంట వేసే ముందు నవధాన్యాలు పంట వేసుకోవడం వలన కలిగే ఉపయోగాలను తెలియచేస్తూ నవధాన్యాల సాగువలన భూమి సారవంతం అవుతుందని, పశువుల మేతకు ఉపయోగించవచ్చునని, ఈ పంట ను పశువుల మేత గా వేయడం వలన పాలలో వెన్న శాతం పెరుగుతుంది, నేల కోతకిగురి కాకుండా ఉంటుందని,సార్వత్రిక సూత్రాల గురించి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు, ఎఫ్ఎంటి లలిత, బి ఆర్ సి సెంటర్ ఓనర్ రామమహేశ్వర్ రెడ్డి,ఐ సి ఆర్ పి లు సుధాకర్, సుమలత, మహేశ్వరి, సులోచన పాల్గొనడం జరిగింది.

# పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని 2.5 కోట్ల సీడ్ బాల్స్ తయారీ ప్రక్రియకు శ్రీకారం





**చిట్వేల్,జూన్05.అక్షర టైమ్స్:-**ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సీడ్ బాల్స్ తయారీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అరవ శ్రీధర్ హరితాంధ్ర లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా 300 కేంద్రాల్లో సీడ్ బాల్స్ తయారీ చిట్వేల్ మండలం అనుంపల్లి నందు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న అరవ శ్రీధర్ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున సీడ్ బాల్స్ తయారీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా చిట్వేల్ మండలం రాజుగుంట పంచాయతి అనుపల్లి నందు ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ప్రజాప్రతినిధులు, అధికారులు,ప్రజలు, నాయుకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కలిసి ఉత్సాహంగా పాల్గొన్నారు.పర్యావరణ పరిరక్షణ, హరితాంధ్ర లక్ష్యాల సాధనలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు స్వయంగా సీడ్ బాల్స్ తయారు చేశారు. అంకుడు, తెల్లపొణికి, వేప, కుంకుడు, రావి, మర్రి, వెదురు, ఉసిరి, చింత, మోదుగ వంటి స్వదేశీ జాతుల విత్తనాలను ఉపయోగించి సీడ్ బాల్స్ రూపొందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అటవీ శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే అరవ శ్రీధర్ చెట్లు నాటారు. ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సుమారు 300 ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని ఒకేసారి నిర్వహించడం విశేషం. మొత్తం 2.5 కోట్ల సీడ్ బాల్స్ తయారు చేయాలనే లక్ష్యంతో అధికారులు, ప్రజా సంస్థలు సమన్వయంతో ముందుకు సాగుతున్నారు. అడవుల విస్తీర్ణం పెంపు, జీవ వైవిధ్య పరిరక్షణ, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. వర్షాకాలంలో ఈ సీడ్ బాల్స్‌ను వివిధ ప్రాంతాల్లో వెదజల్లడం ద్వారా పెద్ద ఎత్తున మొక్కల పెంపకానికి దోహదం చేయనున్నారని పేర్కొన్నారు. ప్రకృతిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణ పరిరక్షణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ అధికారులు ఎన్డీఏ కుటమి నాయకులు పాల్కొన్నారు.

# సూపర్ బ్రెయిన్ కోసం యోగా.. బాబా రాందేవ్ సలహాలు పాటిస్తే అద్భుతాలు పక్కా



ఈ పోటీ ప్రపంచంలో నెగ్గాలంటే జ్ఞాపకశక్తి, ఏకాగ్రత అనేది చాలా అవసరం. వీటిని కొన్ని ఈజీ పద్ధతులతో పెంచుకోవచ్చని బాబా రామ్‌దేవ్ చెబుతున్నారు. దీన్ని కోసం కొన్ని ఆసనాలను సూచించారు. వీటిని ప్రతిరోజూ సాధన చేస్తే మెదడు కార్యకలాపాలను నేరుగా పెంచుతాయి. అవేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.. జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెంచుకోవడానికి చాలామంది రకరకాల మార్గాలను అన్వేషిస్తుంటారు. ముఖ్యంగా విద్యార్థులు, ఉద్యోగులకు పదునైన మెదడు చాలా అవసరం. ఈ నేపథ్యంలో యోగా గురువు బాబా రాందేవ్ కొన్ని సులభమైన పద్ధతులను సూచించారు. రోజూ యోగా, ప్రాణాయామం చేయడంతో పాటు సరైన ఆహారం తీసుకుంటే మెదడు శక్తి, జ్ఞాపకశక్తిని మెరుగుపరుచుకోవచ్చని ఆయన చెబుతున్నారు.

### మెదడుకు పదును పెట్టే యోగాసనాలు

మెదడు చురుగ్గా పనిచేయడానికి యోగాలో కొన్ని ప్రత్యేకమైన ఆసనాలు ఉన్నాయి. బాబారామ్‌దేవ్ ప్రత్యేకంగా సూపర్‌బ్రెయిన్ యోగా అనే వ్యాయామాన్ని సిఫార్సు చేస్తున్నారు. ఇది చాలా సులభంగా అనిపించినా, మెదడును శక్తివంతం చేయడానికి గొప్ప మార్గం. పిల్లలకు ఇది చదువులో ఏకాగ్రతను పెంచుతుంది.. పెద్దలలో మానసిక అలసటను తగ్గిస్తుంది.

### సూర్య నమస్కారం: మెరుగైన రక్త ప్రసరణ కోసం

రామ్‌దేవ్ ప్రకారం.. సూర్య నమస్కారం అత్యంత ప్రయోజనకరమైన యోగా. రోజూ కొన్ని రౌండ్లు సూర్య నమస్కారాలు చేస్తే శరీరంలో రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. దీనివల్ల మెదడుకు ఎక్కువ ఆక్సిజన్ అంది, చురుగ్గా, ఉల్లాసంగా ఉంటుంది. పుష్-అప్స్ వంటి వ్యాయామాలు కూడా శరీరం, మనస్సు రెండింటినీ బలోపేతం చేస్తాయి.

### ప్రాణాయామంతో జ్ఞాపకశక్తి బలోపేతం

మెదడు ఆరోగ్యానికి శ్వాస వ్యాయామాలు చాలా ముఖ్యం. లోతైన శ్వాస, కపాలాభతి, అనులోమ-విలోమ ప్రాణాయామం వంటివి ఒత్తిడిని తగ్గించి, మనసుకు ప్రశాంతతను ఇస్తాయి. మనసు ప్రశాంతంగా ఉన్నప్పుడు, ఏకాగ్రత కూడా పెరుగుతుంది.

### ఆహారంపై శ్రద్ధ ముఖ్యం

యోగా, ప్రాణాయామంతో పాటు సరైన ఆహారం తీసుకోవడం కూడా చాలా ముఖ్యమని స్వామి రామ్‌దేవ్ సూచించారు. మీ ఆహారం పోషకాలు లేకపోతే మెదడు పూర్తి సామర్థ్యంతో పనిచేయదు తాజా పండ్లు, ఆకుపచ్చ కూరగాయలను రోజువారీ ఆహారంలో చేర్చుకోవాలి. ఇవి మెదడుకు అవసరమైన విటమిన్లు, ఖనిజాలను అందిస్తాయి. రోజంతా తగినంత నీరు తాగడం ముఖ్యం. డీహైడ్రేషన్ వల్ల మెదడు పనితీరు తగ్గుతుంది. యోగా, ప్రాణాయామం క్రమం తప్పకుండా సాధన చేస్తేనే ఫలితాలు కనిపిస్తాయి. ఒత్తిడిని తగ్గించుకుని, తగినంత నిద్ర పోవడం కూడా జ్ఞాపకశక్తిని పెంచుకోవడానికి చాలా ముఖ్యం. ఎందుకంటే ఒత్తిడి, నిద్ర లేకపోవడం మెదడుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. జ్ఞాపకశక్తిని బలహీనపరుస్తాయి.

# ఆదోని తాహసిల్దార్ గా రజినీకాంత్ రెడ్డి బాధ్యతల స్వీకారం

**ప్రజాసేవే లక్ష్యంగా పని చేస్తా : తాహసిల్దార్ రజనీకాంత్ రెడ్డి**



**ఆదోని,జూన్05.అక్షర టైమ్స్:-** ఆదోని తహసిల్దార్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన రజనీకాంత్ రెడ్డిని రెవిన్యూ శాఖ సిబ్బంది ఘనంగా సన్మానించారు. నూతన బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను గౌరవ మర్యాదలతో కలిసి శాలువా కప్పి, పూలమాలలు వేసి అభినందనలు తెలిపారు. అనంతరం స్వీట్లు తినిపించే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రెవిన్యూ అధికారులు సిబ్బంది మాట్లాడుతూ, రజినీకాంత్ రెడ్డి నాయకత్వంలో ఆదోని రెవెన్యూ పరిపాలన మరింత ప్రజానుకూలంగా సాగాలని ఆకాంక్షించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తాము పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. అనంతరం రజనీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరువేయడానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు రాజశేఖర్ గౌడ్, ఈరన్న, తిరుమలరెడ్డి, బసవరాజు కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 40 లక్షల వ్యయంతో హెల్త్ క్లినిక్ హాస్పిటల్ భవన నిర్మాణ భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న

**ముక్కా రూపానంద రెడ్డి**

**అరవ శ్రీధర్**

**ముక్కా సాయి వికాస్ రెడ్డి**




**ఓబుళవారిపల్లి,జూన్05.అక్షర టైమ్స్:-** రైల్వే కోడూరు నియోజకవర్గంలోని ఓబులవారిపల్లె మండలం మంగంపేట పంచాయతీ పరిధిలోని == 3 సెంటర్ హైప్ రెడ్డి పల్లి గ్రామంలో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించనున్న హెల్త్ క్లినిక్ హాస్పిటల్ భవన నిర్మాణ పనులకు రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి మరియు రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ రాష్ట్ర టీడీపీ యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి భూమిపూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. హెల్త్ క్లినిక్ భవనం నిర్మాణం పూర్తయిన అనంతరం స్థానిక ప్రజలకు మరింత మెరుగైన వైద్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అరవ శ్రీధర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధితో పాటు ప్రజల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో ఎటువంటి రాజీ ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు,ఎన్డిఏ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# సాత్విక్ ఉన్నంత లక్ష్యాన్ని సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించిన : ఎమ్మెల్యే పార్థసారథి



**ఆదోని,జూన్05.అక్షర టైమ్స్:-** పదవ తరగతి రివాల్యుయేషన్ ఫలితాల్లో 598/600 మార్కులు సాధించి రాష్ట్రంలో ద్వితీయ స్థానం, కర్నూలు జిల్లాలో ప్రథమ స్థానం సొంతం చేసుకున్న శ్రీచైతన్య పాఠశాల విద్యార్థి ఎస్. సాత్విక్ తల్లిదండ్రులను శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి శాలువాతో సత్కరించి అభినందించారు. రాష్ట్రస్థాయిలో ర్యాంకు రావడం ఆదోనికి గర్వకారణమని ఆయన కొనియాడారు . అదే సందర్భంలో పదవ తరగతిలో 595 మార్కులు సాధించిన విద్యార్థి సోమేశ్వరరాజును సైతం సత్కరించి అభినందించారు. విద్యార్థులు భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలు సాధించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్‌లు హరికృష్ణ, గౌసియా తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చిన : గుడిసి ఆది కృష్ణమ్మ




**ఆదోని,జూన్05.అక్షర టైమ్స్:-** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పర్యావరణాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతని తెలిపారు . భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన వాతావరణం అందించాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పుల నేపథ్యంలో చెట్ల పెంపకం అత్యంత అవసరమని పేర్కొన్నారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రజలందరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, ప్రకృతిని కాపాడేందుకు ముందుకు రావాలని గుడిసె ఆది కృష్ణమ్మ కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎక్స్ ఎంపీపీ మురళి , బిస్తా ఓంకార్ , కల్లుబావి మల్లికార్జున, అలసంద గుత్తి రాజాశేఖర్, బాబురావు, రాఘవరెడ్డి, భరత్, పగల హనుమంతు, వెంకట్ నారాయణ, అంజి, చంద్ర, దేవేంద్ర, విజయ్ మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పచ్చదనం పెంపొందిద్దాం భవిష్యత్ తరాలను కాపాడుదాం

**పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరం, కూటమి నాయకులతో కలిసి మొక్కలు నాటిన స్పెషల్ ఆఫీసర్ : క్రాంతి కుమార్**




**ఆదోని,జూన్05.అక్షర టైమ్స్:-** ఆదోని మండలం పెద్ద తుంబళం గ్రామం నందు ప్రభుత్వ ఆసుపత్రి ముందు పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్పెషల్ ఆఫీసర్ క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో కూటమి నాయకులతో కలిసి మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. పలు రకాల మొక్కలను నాటి వాటి సంరక్షణకు అందరూ బాధ్యత వహించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ, పెరుగుతున్న పర్యావరణ కాలుష్యాన్ని అరికట్టాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పేర్కొన్నారు. మొక్కలు మనకు స్వచ్ఛమైన గాలిని అందించడంతోపాటు ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో కీలకపాత్ర పోషిస్తాయని తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న కోపరేట్ సొసైటీ డైరెక్టర్ అన్వర్ భాష మాట్లాడుతూ, భవిష్యత్ తరాలకు ఆరోగ్యమైన వాతావరణాన్ని అందించాలంటే మొక్కల పెంపకం తప్పనిసరి అని తెలిపారు. ప్రతి ఇంటి వద్ద, పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాలలో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ డెవలప్మెంట్ అధికారి సురేష్ కూటమి నాయకులు షరీఫ్, షేక్ అహ్మద్, రామిరెడ్డి, నాగరాజు, నరసయ్య, నర్సారెడ్డి, శ్రీనివాసులు,ఖాదర్, శ్రీనివాసులు, జహీర్. కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని కాపాడుదాం ప్రతి ఒక్కరూ మొక్క నాటుదాం

**విశ్వ పరిరక్షణ కాపాడాలంటే ప్రతి మనిషి ఒక చెట్టు నాటాలి, ప్రకృతిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత**

**టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు**



**ఆదోని,జూన్05.అక్షర టైమ్స్:-** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆదోని పట్టణంలోని సీతారాం నగర్‌లో టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు నివాసం సమీపంలో మొక్కను నాటడం జరిగింది.ఈ సందర్భంగా ఉమాపతి నాయుడు మాట్లాడుతు, "ఒక్క మనిషి -- ఒక్క చెట్టు" అనే సంకల్పంతో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, నేడు మనం నాటే ప్రతి మొక్క రేపటి తరాలకు ప్రాణవాయువును అందించే అమూల్యమైన సంపద అవుతుందని తెలిపారు. పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టాలంటే పచ్చదనాన్ని పెంపొందించడం ఎంతో అవసరమని అన్నారు."ఒక్క మొక్క నాటుకుందాం... రేపటి తరాన్ని కాపాడుకుందాం" అనే సందేశంతో ప్రతి ఇంటి వద్ద, ప్రతి వీధిలో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణలో యువత ముఖ్యపాత్ర పోషించాలని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడం మనందరి కర్తవ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.